పారదర్శకంగా న్యాయ సేవలు : జిల్లా జడ్జి

విశాలాంధ్ర - చిత్తూరు: న్యాయ పరమైన సేవలు ప్రజలకు అందించాలన్నదే జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ. భీమా రావ్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్టేట్ నందు ఉన్న జిల్లా కోర్టు ఆవరణ నందు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్,అదనపు జిల్లా జడ్జి శాంతి, అదనపు జడ్జి శ్రీనివాసులు, రాజశేఖర్ రెడ్డిలతో కలసి న్యాయ సేవ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజాస్వామ్యమంలో ప్రజల కోసం న్యాయం వ్యవస్థ పని చేస్తుందన్నారు. సామాజిక అభివృద్ధికి సంబంధించిన చట్టాలు, సమాజ అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న అనేక కార్యక్రమాలను గ్రామ స్థాయి ప్రజల వద్దకు తీసుకొని పోవడమే జాతీయ న్యాయసేవ అధికార సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశంని తెలిపారు. 1 నవంబర్ నుండి 13 వరకు జిల్లా వ్యాప్తంగా హక్కు హమారా బి హాయ్ అనే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఒకనాడు న్యాయవ్యవస్థ నాలుగు గోడల మధ్య ఉండేదని, ఈనాడు న్యాయవ్యవస్థ ప్రజల కోసం, ప్రజల మధ్యన పనిచేస్తుందన్నారు. ఈరోజు ఇక్కడ న్యాయ సేవ దినోత్సవం జరుపుకోవడం, న్యాయ వ్యవస్థ ఎంతో ప్రతిష్టంగా గ్రామ గ్రామాలలోని ప్రజలతో మమేకమై ప్రజల కోసం ప్రజల సమస్యలను పరిష్కరించుటకు పటిష్ఠంగా పనిచేస్తున్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడి జైళ్ల లో ఉన్న ఖైదీలకు హక్కులు లేవని చెప్పడం సరికాదని, ఖైదీలకు కూడా భారత రాజ్యాంగం అనేక రకమైనటువంటి హక్కులు చట్టాలు కల్పిస్తుందన్నారు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చట్టాల పై , స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఉద్యాన వన శాఖలు ప్రజలకు అందించే సేవల పై ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జిల్లా జడ్జి ప్రారంభించారు. జైల్ పర్యవేక్షకులు యం.వేణుగోపాల్ రెడ్డి, న్యాయ వాదులు, సైదా జామా, కోర్టు సిబ్బంది, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.ఆనంద రెడ్డి, విద్యార్థులు, ఎస్ ఐ. టి.ప్రకాష్, జైల్ వార్డెన్, ఖైదీలు పాల్గొన్నారు.

నిర్లక్ష్యానికి నిదర్శనం పురిటిపాలెం రహదారి

ఏళ్లు గడుస్తున్నా పూర్తవని గ్రామ రహదారి - వర్షం వస్తే రహదారి బంద్

పురిటినొప్పులొస్తే ఆస్పత్రికి వెళ్లే లోపే ప్రసవం- ఆ గ్రామంలో నివాసులంతా దళితులే..

కలెక్టర్ గారూ...జర స్పందించరూ...

విశాలాంధ్ర - గూడూరు : అధికారులు, పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా పురిటి పాలెం రోడ్డు నిలుస్తోంది. గూడూరుకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న పురిటిపాలెం గ్రామం పోటుపాలెం పంచాయతీలో ఉంది. గతంలో ఈ గ్రామం పోటుపాలెం పంచాయ తీలో ఉండేది. ప్రస్తుతం గూడూరు పట్టణాన్ని గ్రేడ్ - 1 గా మార్చిన నేపథ్యంలో పోటు పాలెంతో పాటు ఈ గ్రామం కూడా గూడూరు మున్సిపాలి టీలో విలీనమైంది. గ్రామంలో అందరూ ఎస్సీ, ఎస్టీలే. ఏళ్లతరబడి రోడ్డు లేక గ్రామస్థులు అల్లాడు తున్నారు. పురిటిపా లెంలో నివసించే ప్రజలందరూ కూలిపనులు చేసు కుని జీవనం సాగించేవారే. వేకువజామున లేచి పనుల కోసం పట్టణానికి పరు గులు తీయాల్సిన పరి స్థితి. ఈ క్ర మంలో గుంతల మయంగా ఉన్న మెటల్ రోడ్డుపై రాకపోకలు సాగించడం నరకప్రాయంగా మారింది. 2018లో పంచాయతీరాజ్ శాఖ నిధులతో, జాతీయ రహదారి నుండి పురిటిపాలెం గ్రామం వరకు సుమారు 2కోట్ల 82 లక్షల రూపా యల అంచ నాతో తారురోడ్డు నిర్మాణము చేయు టకు అప్పటి ఎమ్మెల్యే శంకు స్థాపనచేసి ఉన్నారు. కాంట్రాక్టరు కొంతమేర పని చేసి అర్ధాంతరంగా నిలిపి వేశారు. అప్పటినుండి ఏళ్లుగడుస్తున్నా పంచా యితీ రాజ్ అధికారులు గానీ, మునిసిపాలిటీ అధికా రులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకున్న దాఖ లాలు లేవు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి మాకు రోడ్డును పూర్తి చేయాలని గ్రామస్థులు వేడు కుంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి పురిటిపాలెం రోడ్డు త్వరిత గతిననిర్మించేలాచర్యలు తీసుకోవాలని గ్రామస్థులుకోరుతున్నారు. ఆ దిశగా అధికారులు స్పందించాల్సి ఉంది.

విద్యతోపాటు సేవాదృక్పథం అలవర్చుకోవాలి

- వి.సి ఆచార్య తుమ్మల రామకృష్ణ

విశాలాంధ్ర - కుప్పం : ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వర్సిటీ విద్యార్థినీ విద్యార్థులకు బుధవారం శ్రీ కందుకూరి వీరేశ లింగం పంతులు ఆడిటోరియంలో జాతీయ సేవా పథకం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వర్సిటీ ద్రావిడ విశ్వ విద్యాలయం వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ, రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డిలు విద్యార్థినీ విద్యార్థులకు విద్యతో పాటు సేవా దృక్పథం అలవర్చుకోవాలని సూచించారు. వర్సిటీ జాతీ య సేవా పథకం ద్వారా గ్రామాలన్నింటిలోనూ విశేషమైనటువంటి సేవా కార్యక్రమాలను చేపట్టి గ్రామం యొక్క పరిపూర్ణ అభివృద్ధికి తోడ్పడటానికి సదా ప్రయత్నిస్తుందని తెలియజేశారు. విద్యార్థి యొక్క సర్వతో ముఖ అభివృద్ధికి విద్యతో పాటు సామాజిక స్పృహ మరియు సామాజిక సేవ యొక్క ఆవశ్యకత ఎంతో అవసరమని తెలియజేశారు.జాతీయ సేవా పథకం వర్సిటీ సమన్వయకర్త ఆచార్య యశోద మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యము, లక్ష్యాలు , వాలంటీర్లు చేపట్టవలసినటువంటి కార్యక్రమాలను వివ రించారు. దేశాభివృద్ధి విద్యార్థి శక్తి సామర్థ్యాలు, సేవా దృక్పథం పై ఆధారపడి ఉంటాయని అందుకని విశ్వవిద్యాలయంలోని విద్యార్థులు అంస దరూ కూడా తమ వంతు సేవలను అందించడం ద్వారా గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని వీల్కైనంత ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు వాలంటీర్లుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.సాయి కిషోర్ జాతీయ సేవా పథకం యొక్క విధివిధానాలను తెలియజేసే ప్రార్థనా గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కళావతి మాట్లాడు తూ విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాలను సమాజ సేవకై వినియో గించాలనితద్వారాసామాజికఅభివృద్ధికితోడ్పడాలనితెలిపారు. ఈకార్యక్రమంల ోవర్సిటీవిద్యార్థినీవిద్యార్థులు,బోధన,బోధనేతరసిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్ ను కలిసిన ఏపిఎస్ఈఏ తిరుపతి జిల్లా సంఘం సభ్యులు



విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఆంధ్రప్రదేశ్ సర్వే ఎంప్లాయిస్ అసోసి యేషన్ తిరుపతి జిల్లా సంఘం సభ్యులు జిల్లా కలెక్టర్ వెంక టరమణారెడ్డిని, జిల్లా సర్వే సహాయ సంచాలకులు ని బుధవారం మర్యాద పూర్వ కంగా కలిసారు. కలిసిన వారిలో సర్వే సంఘం తిరు పతి జిల్లా అధ్యక్షుడు డి.కరుణ కుమార్, కార్యదర్శి చరణ్, సభ్యులు హరి నాథ్, పురుషోత్తం, విజయ కుమార్, జ్యోతిగన్‌లుఉన్నారు. అనంతరం జిల్లా సర్వేసం ఘంస భ్యులుకలెక్టర్‌వెంకటరమణారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలవాతో ఘనంగా సత్కరించారు.

కన్నుల పండుగల శ్రీ రమాదేవి, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం

- ఆలయ ప్రాంగణంలో చిక్కిరిసిన మహిళలు

విశాలాంధ్ర - చిట్టమూరు: మండల పరిధిలోని మల్లాంలో వెలసియున్న స్వయంభు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రాం గణం పూల తోటలో ఏర్పాటు చేసిన శ్రీ రమాదేవి,సత్యనారాయణ స్వామి వారి వ్రతమును ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చిల్లకూరు సాయిరెడ్డి దంపతులు నిర్వహించారు 8వ తారీఖున చంద్రగ్రహనాన్ని పూర్తిచేసుకుని తొమ్మిదవ తారీఖున కార్తీకమాసం సందర్భంగా శ్రీ రమాదేవి,సత్యనారాయణ స్వామి వ్రతం చేయడం వలన భక్తులకు భగవంతుని ఆశీస్సులతో పాటు ఆయురా రోగ్యాలు చేకూరతాయని అంతేకాక ఈ వ్రతం ఆచరించుట మనకు కొన్ని దోస నివారణలు జరుగుతాయని పురోగతిని తెలపడంతో ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సాయి రెడ్డి దంపతులతో కలసి ఈ వ్రతాన్ని పూర్తి చేయడం జరిగింది ఆలయ ప్రధాన అర్చకులు మూలం భాను ప్రకాష్ శర్మ నిష్ఠ నియమాలతో పూజా కార్యక్రమాన్ని పూర్తి చేశారు ఈ వతమునకు మండలం నుంచే కాక పక్కా మండలాల నుండి కూడా మహిళలు వేలాదిగా తరలిరావడంతో ఆలయ ప్రాంగణం మహిళలతో కిక్కిరిసిపోయినది వ్రతమునకు వచ్చిన మహిళలు స్వామి వారి తీర్థప్రద ప్రసాదాలు స్వీకరించి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వనభోజనంలో పాల్గొన్నారు.

ఫీల్డు అసిస్టెంట్పై సీఎంకు చేసిన పిర్యాధు ఆవాసం

-ఏపీడీ శోభన్ బాబు

విశాలాంధ్ర కార్వేటినగరం: మండల పరిధిలోని ఆర్కేవీబీపేట పంచాయతీలోనే ఫీల్డు అసిస్టెంట్ పై కొందరు చేసిన ఫిర్యాధు అవాస్తంగా తేలిందని నగరి ఏపీడీ శోభన్బాబు అన్నారు. గత కొన్న క్రితం రాష్ట్ర ముఖ్య మంత్రి కార్యాలయానికి కొందరు ఫీల్డు అసిస్టెంట్పై పిర్యాదు చేయడంపై బుధవారం గ్రామంలో కూలీలతో స్థానిక సర్పంచ్ దివ్య ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ ఫీల్డు అసిస్టెంట్ పని చేస్తున్న గోవిందస్వామిపై గట్టని వారు రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయానికి కూలీలు లేక పోయినా మస్టర్ వేస్తున్నట్లు, అదే విధంగా ప్రతి ఒక్కరి వద్ద రూ.50 వసూలు చేస్తున్నట్లు, బినామీ పేర్లతో మస్టర్లు నమోదు చేస్తున్నట్లు, పాత పనులను కొత్త పనులుగా చిత్రీకరిస్తున్నట్లు ఇచ్చిన ఫిర్యాదుపై కూలీలతో, గ్రామస్తులతో విచారణ చేపట్టగా ఆది ఆవాసమైన అభియోగమని ముక్తకంఠంగా కూలీలు నిర్ధారించారు. అలాంటి ఎప్పుడు మా పంచాయతీలో అలాంటి సంఘటనలు చోటు చేసుకోలేదని వివరిం చారని ఏపీడీ వెల్లడించారు. ఇలాంటి నిరాధారమైన పిర్యాదులు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీ వోమోహనమురళీ,ఏపీవోజాహ్నవి.కార్యదర్శిలోకేష్,ఈసీమధు,మోహన్,ఇంజ నీరింగ్ అసిస్టెంట్ లోకేష్, కూలీలు, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

కేవీపీఎస్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని పుచ్చలపల్లి సుంద రయ్య భవనం వేదికగా ఈనెల 12వ తేదీన జరిగే కేవీపీఎస్ జిల్లా ప్రథ మ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి సురేష్ పిలుపునిచ్చారు. పుచ్చలపల్లి సుందరయ్య భవ నంలో బుధవారం కేవీపీఎస్ కార్యవర్గ సమావేశం సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షుడు అంగేరి పుల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం నూత న కమిటీని ఎన్నుకున్నారు. శ్రీకాళహస్తి డివిజన్ అధ్యక్షుడిగా వ్యాసా రపు హరిబాబు, ప్రధాన కార్యదర్శిగా రెడ్డిపల్లి సురేష్, సహాయ కార్యదర్శు లుగా రాధమ్మ, వెలివేంద్రం, ఉపాధ్యక్షుడిగా సురేష్, కోశాధికారిగా ఈశ్వ రయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రెడ్డిపల్లి సురేష్ మా ట్లాడుతూ... భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 ఏళ్ళు దాటిపో తు న్నా సమాజంలో కులవివక్ష, అంటరానితనం సమసి పోలేదని వాపో యారు. నేటికీ ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులు, దళితుల అభ్యున్నతికి అడ్డంకిగా మారుతున్న కులవివక్ష, అంటరానితనాన్ని రూపుమాపేందుకు కేవీపీఎస్ తరవున పోరాడాల్సిన అవసరం చాలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గంధం మణి, పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

సంఘాలు దళితుల సమస్యలు తీర్చడంలో ముందుండాలి



విశాలాంధ్ర - రేణిగుంట : దళిత సంఘాలు దళితుల సమస్యలు తీర్చ డంలో ముందుండాలని ఏపీ ఎస్సీ డీసీఎల్ ఎ.ఇ. టి. మోహన్ తెలిపారు. రేణిగుంట మండలం రూరల్ ఎస్పిడీసీఎల్ కార్యాలయంలో బుధవారం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ఐక్య వేదిక నాయకులు సాలువాతో సత్కరించి ఘన ంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎ. ఇ. మోహన్ మాట్లాడుతూ సమాజంలో దళితులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ ఉంటారని, దళిత సంఘాలు ఏవైనా సరే దళి తులకు అండగా నిలిచి వారి సమస్య లను పోరాడటంలో ముందుండా లని అన్నారు. బీసీలు ఎస్సీఎస్టీలు అందరూ ఐక్యంగా ఉంటేనే మన హక్కులను సాధించుకోగలమనితెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బి .సి., ఎస్.సి.,ఎస్.టి.లకోసం ఆయన జీవితం మొత్తం పోరాడాడని తెలి పారు.బి.సి.,ఎస్ సి ఎస్టీలు ఉన్నత చదువులు చదువుకొని అన్ని విధాలు గాఅభివృద్ధిచెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజినీర్ జి. రూపేష్ బాబు,ఎస్సీఎస్టీసబ్‌ప్లాన్ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి ఐజయ్య, మం డలనాయకులుమురళి,ప్రతాప్,భాస్కర్‌తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- కక్షిదారులకు జిల్లా జడ్జి



విశాలాంధ్ర - గూడూరు : ఈ నెల 12వ తేదీన జరిగే లోకాదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకో వాలని ఏడవ అదనపు జిల్లా జడ్జి షమీ పర్వీన్ సుల్తానా బేగం కోరారు. బుధవారం రెండవ పట్టణంలోని కోర్టులో నిర్వహించిన సమాఎ శంలో ఆయన మాట్లాడారు. సమయాన్ని, నగదును ఆదా చేసుకునే ందుకు లోక్ అదాలత్ చక్కటి వేదికగా మారు తుందన్నారు. లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజీమార్గమే రాజ మార్గమన్నారు. లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా ఈనెల 12వ తేదీన లోక్ అదాలత్ నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. కక్షిదారులకు లోక్ అదాలత్ ఉద్దేశాన్ని వివరిం చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జానీ భాష, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అశోక్ కుమార్, అడిషనల్ జ్యూషి యల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ లోకనాథం, గూడూరు బార్ అసోసి యేషన్ వైస్ ప్రెసిడె ంట్ పెంచలయ్య, అరవ పార్వతయ్య, మహబూబ్ బాషా, భాస్కర్, నాగేశ్వరమ్మ, కొండలరావు, రామసుబ్బయ్య,రజినీకాంత్ రెడ్డి, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న క్రీడా సంబరాలను జయప్రదం చేయండి

- ప్రభుత్వ పాఠశాలల పీడీలకు ఎమ్మెల్యే పిలుపు

విశాలాంధ్ర - గూడూరు : డిసెంబర్ 21న సీఎం జగన్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న జగనన్న క్రీడా సంబరాలను నియోజకవర్గ స్కూల్ హెచ్ఎంలు, పీడీ, పీఈటీలు జయప్రదం చేయాలని గూడూరు నియోజకరవ్గ శాసన సభ్యులు డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్‌రావు పిలుపునిచ్చారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన జగనన్న క్రీడా సంబరాలు గోడపత్రికలను ప్రభుత్వ పాఠశాలల పీడీలు, పీఈటీలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన శుక్రవారం గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి స్టేడియంలో క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్ నాలుగు రకాల క్రీడా పోటీలకు ఎంపికలు నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినయోగం చేసుకోవాలని ఆయన కోరారు. యువతకు క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమంతో పాటు క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో శివప్రకాష్ రెడ్డి, ఎంఈఓ దేవరాజులు రెడ్డి, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, నియోజకవర్గ క్రీడల ఇంచార్జ్ పీ. కరీముల్లా ఖాన్, పీడీ వెంకట సుబ్బయ్య, సుబ్రమణ్యం పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తమిళనాడు రేషన్ బియ్యం సీజ్

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: సూళ్లూరుపేట రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్ పోలీస్ లు చెన్నై నుండి వచ్చే రైళ్లలో జరిపిన తనిఖీలలో 2 .5 లక్షలువిలువ చేసే 10 టన్నుల తమిళనాడు రేషన్ బియ్యం ను పట్టుకుని సీజ్ చేశారు,ఇందులో 252 బస్తాలు రేషన్‌బియ్యంను నాయుడుపేట ,సూళ్లూ రుపేట రైల్వే స్టేషన్ పరిధిలో పట్టుకోగా మరో 170 తడ రైల్వే స్టేషన్లో పట్టుకున్నట్లు పోలీ సులు తెలియజేసారు , ఇక పై చెన్నై నుండి వచ్చే రైళ్ల లో తరచూ తనిఖీ లు ఉంటాయని ఎవరైనా అక్రమంగా తమిళనాడు రేషన్ బియ్యం తరలి స్తే వారి పైన కఠినమైన చెర్యలు ఉంటాయని పోలీ సులు హెచ్చరి ం చారు, సీనియర్ సెంథిల్ కుమరేసన్ మరియు సౌర కుమార్ ఆదేశాల మేరకు ఎస్సై శ్రీనివాసులు రెడ్డి అధ్వ ర్యంలో పట్టుకున్న తమిళనాడు రేషన్ బియ్యం ను తమిళనాడు పరిధిలోని గుమిడిపూండి రెవెన్యూ అధికారులకు అప్పగించడం జరిగింది.

రేపు మహిళా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం

-ఉపకులపతి ఆచార్య జమున వెల్లడి

- హాజరుకానున్న గవర్నర్

-ప్రఖ్యాత శాస్త్రీయ నృత్యకారిణి పద్మజా రెడ్డికి గౌరవ డాక్టరేట్

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యా లయం 19, 20వ స్నాతకోత్సవాలను శుక్రవారం వర్సిటీలోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరి యంలో మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించనున్నట్లు ఉపకులపతి ఆచార్య దువ్వూరు జమున వెల్లడిం చారు. ఈ మేరకు ఆమె బుధవారం వర్సిటీలోని సావేరి సమావేశ మందిరంలో పాత్రికే యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా వర్సిటీ విద్య, పరిశోధనా రంగంలో జాతీయ, అంతర్జా తీయ స్థాయి గుర్తింపు సాధించి దని తెలిపారు. ఈ స్నాతకోత్సవంలో భాగంగా 20 20, 2021 విద్యాసంవత్సరాలలో వర్సిటీ పరిధిలో యూజీ, పీజీ, ఎంఫిల్, పీహెచ్ డి కోర్సులు పూర్తి చేసిన 1,902 మంది విద్యార్థులకు పట్టాలు ప్రధానం చేయను న్నామని వివరించారు. ఇందులో ఇన్ పర్సన్ ద్వారా 988 మంది, ఇన్ అబ్సెన్షియా ద్వారా 610 మంది, ఇన్ అడ్వాన్సు ద్వారా 304 మంది డిగ్రీలు అందుకోనున్నట్లు పేర్కొన్నారు. మ్యూజిక్ అండ్ డాన్స్ విభాగంలో పిహెచ్ డి పూర్తి చేసిన ఎన్ఆర్ఐ ఆముక్తమాల్యద సుస్మ ఈ స్నాతకోత్సవంలో డాక్టరేట్ డిగ్రీ అందుకోనున్నట్లం వెల్లడించారు. అలాగే 108 మందికి బంగారు పథకాలు, 23 మందికి బుక్ ప్రైజెస్, 5 మందికి క్యాస్ ప్రైజ్ లను అందజేయనున్నట్లు చెప్పారు. ఈ స్నాతకో త్సవానికి విశ్వవిద్యాలయం కులపతి, రాష్ట్ర గవర్నర్ బిశ్వభూ షన్ హరి చందన్, ప్రఖ్యాత శాస్త్రీయ నృత్యకారిణి గడ్డం పద్మజా రెడ్డి హాజరవు తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్న కృష్ణా జిల్లాకు చెందిన ప్రఖ్యాత శాస్త్రీయ నృత్యకారిణి, పద్మశ్రీ అవార్డు గ్రహీత పద్మజా రెడ్డికి స్నాతకోత్సవంలో భాగంగా గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తున్నట్లు ఉపకులపతి ఆచార్య జమున వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సంబంధిత విద్యార్థులందరూ ఉదయం 9 గంటలకు ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరి యంలో హాజరు కావాలని కోరారు. ఈ పాత్రికేయుల సమావేశంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య డి.ఎం. మమత, పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, పిఆర్ఓ డాక్టర్ శ్రీరజనీ తదితరులు పాల్గొన్నారు.

శ్రావణ్ వల్ల క్రైస్తవ లకు ఒనగూరేది ఏమి లేదు

- డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : క్రైస్తవ జనోద్ధరణ పేరుతొ రాజకీ యా లు చెస్తున్న జడ శ్రావణ్‌కుమార్ లాంటి వారి వల్ల క్రిస్టియన్ కమ్యూ నిటీకి మేలు జరగడం బదులు నష్టమే జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ క్రిష్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ యల మంచిలి ప్రవీణ్ తెలిపారు.. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ జై భీమ్ భారత్ పార్టీ అంటూ ముందుకు వచ్చి క్రైస్తవులకు ఏదో మెలు చేస్తానని మభ్య పెట్టడం చాలా హాస్యాస్పదం. ఇప్పటికే దళిత బహుజనుల ఉద్ధరణకు ఉద్భవించిన బీఎస్పీ మరియు ప్రజాశాంతి పార్టీ లాంటి పార్టీలే కష్టపడుతున్న తరుణంలో ఇటువంటి పార్టీలు దళితులకు ఎలా మేలు చేస్తాయో ఆలోచించాలి .1998లో ఇచ్చిన మెమో గురించి ఇప్పుడు చర్చిం చడంలో ఆంతర్యమేమిటి అసలు దళిత క్రైస్తవుల సమస్య సుప్రీంకోర్టులో ఉన్నప్పుడు సుప్రీం కోర్టులో ఇంప్లీట్ అయినటువంటి ఆర్గనైజేషన్స్ ఏమన్నా చేయగలరు, కానీ మీరు ఎలా చేయగలరు. ముందు మీరు ఆ కేసులో ఇంప్లీడ్ అవ్వండి ఆ తర్వాత మిమ్మల్ని నమ్ముతాం .అసలు ఈ సమస్యలు నేనే పరిష్కరిస్తానని అనడంలో అర్థం ఏమిటి? మీరు ఏమన్నా ప్రభుత్వ ప్రతిని దా లేక మిమ్మల్ని ఏమైనా ప్రభుత్వం నియమించిం దా ముందుగానే. ఇక్కడ అనేక ఆర్గనైజేషన్స్ ఏఐసిఎఫ్ , క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ , క్రిస్టియన్స్ బిషప్ కౌన్సిల్, ఏఐసీసీ వంటి ఆర్గనైజేషన్స్ అనేక సంవత్సరాల నుంచి క్రైస్త వుల సమస్యల పట్ల చిత్తశు ద్ధితో పనిచేస్తున్నాయి. ఈ విషయం మీరు గమనించాలి. ఏదో నలుగురితో సమావేశం ఏర్పాటు చేసి యావత్ క్రైస్తవ లోకం మొత్తం నా వైపే ఉన్నా రంటూ బిల్డప్ ఇవ్వడం ఇటువంటి కల్లిబొల్లి మాటలకు క్రైస్తవ సమాజం నమ్మదనే నా అభిప్రాయం .

ఎస్వీయూలో ఘనంగా చెవిరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వేదికగా చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, తుడా చైర్మన్, టీటీడీ బోర్డు మెంబర్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం వైఎస్ఆర్ విద్యార్థి విభాగం ఎస్వీయూ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు, తిరుపతి రూరల్ మండలం ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, ఎస్వీయూ కన్స్యూమర్ కోపరేటివ్ స్టోర్స్ చైర్మన్, జియాగ్రఫీ విభాగాధిపతి డాక్టర్ రెడ్డి భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం ఎస్వీయూ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, నాయకులు నరేష్, ముని, చరణ్, రాజేష్, చందు, గౌతమ్, పవన్, కలందర్, యోగేష్, హేమ, రాజేష్ , సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వారోత్సవాలు

విశాలాంధ్ర - రేణిగుంట : వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులలో స్ఫూర్తిని నింపడానికి ప్రతి రోజూ ఒక పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సంస్థ వ్యవస్థా పకు డు డా. పైడి అంకయ్య తెలిపారు. రేణిగుంట లోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ వసతి, పాఠశాలలో బుధవారం వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక మానికి ముఖ్య అతిథిగా డా. పి. ప్రభాకరరావు విచ్చేసి క్రీడల కు సంబంధించిన పలు విషయా లను విద్యార్థులకు తెలిపారు. పాఠశాలకు హాకీ సామగ్రిని వే ఫౌండేషన్ వ్యవస్థా పకులు డా. పైడి అంకయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో వే ఫౌండేషన్ సభ్యులు థామస్, వినోద్ మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

జనహృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు

- జిల్లా వ్యాప్తంగా కదలివచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలు

- విద్యా సామాగ్రితో ఎమ్మెల్యే చెవిరెడ్డికి సత్కారం

- అభిమానులను ఆకట్టుకున్న ప్రత్యేక పాటలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : జన హృదయ నేత, ప్రభుత్వ విప్ , చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు బుధ వారం ఘనంగా జరిగాయి. ఆయన స్వగ్రామం తుమ్మలగుంట వేలాది మంది పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజా ప్రతిని ధులు, మహిళా కార్య కర్తలు, అధికారుల రాకతో కిక్కి రిసి పోయింది. తిరుపతి జిల్లా నలుమూ లల నుంచి భారీగా తరలి వచ్చిన పార్టీ నేతలు, అభిమానులు, కుటుంబ సభ్యుల నడుమ ఎమ్మెల్యే చెవిరెడ్డి కేక్ కట్ చేశారు. భారీగజమాలలతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఆయా కాలనీల వార్డు మెంబర్లు, సర్పంచ్ లు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, దళిత సంఘాల నేతలు ప్రత్యేకంగా సన్మానించారు. పుష్ప గుచ్చం, శాలువలకు బదులుగా పూల మొక్కలు, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, స్కూల్ బ్యాగు లను అందించారు. చెవిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అన్న నినాదాలతో నివాస ప్రాంగణం జన సందడిగా మారింది. కాగా తన పుట్టిన రోజును పురస్కరిం చుకుని శు భాకాంక్షలు తెలిపిన పార్టీ నేతలు, అభిమానులు శ్రేయోభిలాషులకు ఎమ్మెల్యే చెవిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అలాగే జన్మదినం సందర్భ ంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరికీ భోజనం, స్వీట్లు పంపిణీ చేశారు. ఎక్కడికక్కడ ఎమ్మెల్యే చెవిరెడ్డి జన్మదిన వేడు కలు. .చంద్రగిరి నియోజకవర్గ అభివృ ద్ధికి నిరంతరం కృషి చేస్తు అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి జన్మదిన వేడుకలను నియోజక వర్గ వ్యాప్త ంగా ఎక్కడికక్కడ ఘ నంగా నిర్వహించారు. చంద్ర గిరి టవర్ క్లాక్ వద్ద 50 కేజీల భారీ కేక్ కట్ చేయగా పేరూరు, తుమ్మల గుంటలో రక్తదానం చేశారు. అదేవిధంగా తిరుచా నూరులో పేదలకు అన్నదానం, బట్టలు పంపిణీ చేశారు. పాకాల, ఆర్సీపురం, చిన్నగొట ్టిగల్లు, ఎర్రావారి పాళెం మండలాల్లోని మండల పార్టీ నేతలు, డివి జన్ పార్టీ అధ్యక్షులు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకు న్నారు. అనంతరం స్థానిక నాయ కులు ఎమ్మెల్యే చెవిరెడ్డి నివా సానికి చేరుకొని శుభాకాంక్షలు తెలిపారు. విద్యా సామాగ్రితో ఎమ్మెల్యేకు సత్కా రం ఎమ్మెల్యే చెవిరెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపే ందుకు వచ్చిన వారంతా పుష్ప గుచ్చాలు, శాలువలకు బదులుగా పేద విద్యార్థుల చదువులకు ఉపయోగపడే విద్యా సామాగ్రిని తీసుకువచ్చి అందించారు. వినూత్నమైన పద్ధతిలో విద్యా సామాగ్రితో ఎమ్మెల్యే చెవిరె డ్డిని ఘనంగా సత్కరించటం సర్వత్రా హర్షం వ్యక్తమౌతోంది. అభిమా నులను ఆకట్టుకున్న పాటలుఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై అభిమా నంతో వైఎస్ఆర్ నేతలు నెమ్మలి పార్థసారథి రెడ్డి, యద్దల నరేంద్రరెడ్డిలు ప్రత్యేకంగా రూపొం దించిన పాటలు అభిమానులు అందరినీ ఆకర్షిం చాయి."చంద్రగిరిచందురుడు..చెవి భాస్కరుడు.. చైతన్యమే పెంచే రేపటి సూర్యుడు"అంటూవచ్చినపాటకుజనంనుంచి విశేష స్పందన లభించింది.

పదో వార్డులో 1.36 కోట్ల అభివృద్ధి పనులు: ఆనం

విశాలాంధ్ర- వెంకటగిరి: బుధవారం వెంకటగిరి మున్సిపాలిటీ 10వవార్డు.. మనూలాలపేట లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో భాగం గా... జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ నందు అదనపు తరగతి గదుల నిర్మాణం మరియు ఇతర వసతుల కోసం 1.36 కోట్ల పనులకు భూమి పూజ/శంకుస్థాపన కార్యక్రమంపది లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్ ప్రారంభోత్సవం చేశారురుద్ర మూర్తి స్వామి వారి గుడి కి దాతల సహకారంతో ప్రహరీ గోడ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు అనంతరం వెంకటగిరి మోడల్ హై స్కూల్ నందు.నియోజకవర్గ స్థాయి స్కూల్స్ గేమ్స్ టోర్నమెంట్ బహుమతుల ప్రదానోత్సవంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భానుప్రియ, వైస్ చైర్మన్, చింతపట్ల ఉమామహేశ్వరి, వార్డ్ కౌన్సిలర్ శివయ్య, గోపాల్ గోపాల్, ఇతర వైసిపి నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు

గ్రామీణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సీఐ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: గ్రామీణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి శాంతి భద్రతలు విఘాతం కలిగించే వ్యక్తులు తటస్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ విక్రమ్ పల్లి ప్రజలకు తెలిపారు. మండలంలోని గోవిందప్ప నాయుడు కండ్రిగ గ్రామంలో బుధవారం సంధ్యా సమయంలో ఎస్సై మంజునాథ రెడ్డి ఆధ్వర్యంలో ప్రస్తుత వాస్తవ సంఘటనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, గ్రామాలలో వివా దాలకు చోటు లేకుండా ఐక్యమత్యంగా ఉండాలన్నారు, పేకాట, కోడి పందేలపై ఆసక్తి చూపకుండా బ్రతుకుతెరువుపై ఆసక్తి చూపాలన్నారు, గ్రామాల్లో విద్యావంతులు ఉన్నప్పటికీ మోసపూరితమైన" లోన్ యాప్" మరియు సైబర్ నేరాల అవగాహన కలిగి ఉండాలన్నారు, గ్రామాల్లోకి గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు తెలపాలన్నారు, ఎంఎ టీసీ పుట్టయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన టిడిపి నేతలు

విశాలాంధ్ర పెళ్లకూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు తన నివాసంలో మర్యాద పూర్వకంగా నెలవల సుబ్రహ్మణ్యంతో పాటు ఐటీడీపీ గోపాలకృష్ణ కలిసి శాలువాలతో సత్క రించి జరిగింది. తిరుపతి పార్లమెంటు రైతు విభాగ కార్యదర్శి వట్టి కొం డల శేఖర్ నాయుడు తో మర్యాదపూర్వకంగా పార్టీ యొక్క బలోపేతానికి కృషి చేస్తున్నామని ఈసారి ఇన్చార్జి నెలలో సుబ్రహ్మణ్యం అధిక మెజారి టీతో గెలవడం ఖాయమని తెలియజేశారు. కానీ నియోజకవర్గంలో కొన్ని పుకా ర్లు ఉన్నాయి సుబ్రహ్మణ్యం కాకుండా వేరే ఒకరికి టికెట్ ఇస్తు న్నారని చెప్తున్నారు. అని నారా లోకేష్ బాబుని అడగగా ఇన్చార్జిలే ఎమ్మెల్యే మిగతారని తెలియజేయడం జరిగింది .

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

మహిళలు ఆర్థికంగా ఎదగాలి : డీఆర్‌డీఏ పీడి

విశాలాంధ్ర - చిత్తూరు: మహిళలు స్వయంగా ఆర్థికంగా నిలదొక్కునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టడం జరుగుతుందని మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం అనేక సంస్థలు కూడా ముందుకు రావడం ఆనందంగా ఉందని వాటిని ఉపయోగించుకుని మరింత ముందుకు మహిళలు ఎదగాలని డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ డీఎంకే తులసి అన్నారు. బుధవారం చిత్తూరులోని ట్రైనింగ్ సెంటర్‌లో సౌరశక్తితో పనిచేసే పలు పరికరాలను ఉపయోగించి జీవనోపాధి ఆలంబన చేసుకునేందుకు ఒక ప్రైవేటు సంస్థ, డిఆర్డిఏ లో సంఘ సభ్యులకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ మహిళలు సౌరశక్తి ద్వారా తక్కువ ఖర్చుతో పలు యంత్రాలను ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చునన్నారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే అందుకు కావాల్సిన యంత్రాలు అవసరమని తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉత్పత్తుల విలువ చేసే యంత్రాలను పొందడం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చునని అన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా స్థాయిలో మొదట అవగాహన కల్పించడం జరుగుతుందని రానున్న కాలంలో క్షేత్రస్థాయిలో వీరికి అవగాహన కల్పించి యంత్రాల వైపు మొగ్గు చూపేలా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏపీఎంలు, సిబ్బంది, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

గర్భిణీలు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలి

విశాలాంధ్ర - పాలసముద్రం : ప్రతి గర్భిణీలు ప్రతి నెల తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ వసంతి అన్నారు బుధవారం నాడు మండలంలోని ప్రధాన ప్రభుత్వ వైద్యశాలలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియన్ పథకం క్రింద గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల 9వ తారీఖున గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు అదేవిధంగా ప్రతి గర్భిణీ స్త్రీ రక్తహీనత రాకుండా బలబద్ధకమైన ఆహారం పాలు గుడ్లు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని వ్యాయామం చేయాలని ఆరోగ్య సమస్యలు ఏమైనా తలెత్తితే వెంటనే 108 కు ఫోన్ చేసి ఆస్పత్రిలో చేరాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మురళి ఏఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర- గంగవరం: మండలంలోని పసుపతూర్ సచివాలయాన్ని బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ రికార్డులు పరిశీలించారు. నిర్మాణం ఉన్న రైతుబరోసా, ఆసుపత్రి భవనాన్ని పరిశీలించి పంచాయతీ రాజ్ ఏఈని వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆయనతో పాటు ట్రైనీ కలెక్టర్ మేఘ స్వరూప్, తహసీల్దార్ మురళి మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర -పుంగనూరు : పట్టణ పరిధిలో మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుడిగా గురునాథ్ పనిచేస్తూ గత కొద్దిరోజుల ముందు గుండెపోటుతో మరణించడంతో మున్సిపల్ అధికారులు సిబ్బంది సచివాలయ ఉద్యోగులు వారి వంతు సాయంగా 60 వేల రూపాయలను సమకూర్చి ఈ మొత్తం నగదును గురునాథ్ తండ్రి గుర్రప్ప గురునాథ్ భార్య రేఖకు బుధవారం రోజున మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ చైర్మన్ హలీం భాష చేతులు మీదుగా ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ మాట్లాడుతు మరణించిన సహచర ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చిన మున్సిపల్ ఉద్యోగులకు సచివాలయ ఉద్యోగులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు మరణించిన గురునాథ్ మన మధ్యలో లేకపోయి నప్పటికీ ఆయన చేసిన సేవలు ఎల్లప్పుడూ పట్టణంలోని ప్రజలకు గుర్తుంటాయని తెలియజేశారు.

వ్యాన్ బోల్తా -15 మందికి గాయాలు

విశాలాంధ్ర -గంగాధరనెల్లూరు: మండలంలోని అగరమంగళం గ్రామం వద్ద బుధవారం బొలెరో వ్యాను బోల్తాపడి 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. అగరమంగళంలో ఓ వ్యక్తి మృతి చెందడంతో యాదమరి నుండి వచ్చిన 30 మంది గ్రామస్తులు బొలెరో వ్యాన్ లో వస్తూ.. రోడ్డు దుస్థితికి వ్యాను అదుపుతప్పి బోల్తా పడింది. 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో.. అంబులెన్స్ డ్రైవర్ చిట్టి బాబు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని జీడి నెల్లూరు పీహెచ్‌సీ ఆసుపత్రికి తరలించారు.

రేపు గడప గడపకు మన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గంగవరం: ఎమ్మెల్యే వెంకటే గౌడ శుక్రవారం గడప గడపకు ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. నవంబరు11శుక్రవారం,14వ తేదీ సోమవారం కీలపట్ల పంచాయతీ, 15,16,17 తేదీల్లో దండపల్లి పంచాయతీల్లో ప్రజాసమస్యలు తెలుసుకోవడానికి గడప గడపకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రతి కార్యకర్త కు అండగా ఉంటా

పుంగనూరు టిడిపి ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర పులిచెర్ల-కల్లూరు: తెలుగుదేశం పార్టీకి పనిచేసే ప్రతి కార్యకర్త కు అండగా ఉంటామని పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం కమ్మ పల్లెలో బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు అధ్యక్షతన పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి ఇన్చార్జి మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలను అన్ని విధాల అండగా ఉంటూ ఆదుకుంటామని, ఎప్పుడు ఎవరి కష్టం వచ్చినా ముందుంటామని అన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ను స్ఫూర్తిగా తీసుకొని నాయకులు, కార్యకర్తలు ప్రజా వ్యతిరేక పాలన పై పోరాడాలని గ్రామస్థాయిలో పార్టీ పటిష్టతకు అందరూ సమన్వయంతో కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి సైనికుల్లా పనిచేయాలని , నాయకులు కార్యకర్తలు సమిష్టి కృషితో పుంగనూరులో టిడిపి జెండా ఎగురవేద్దామని అన్నారు. . ఈ సమావేశంలో పరిశీలకులు చలపతి నాయుడు తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు రామనాథం నాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ముల్లంగి వెంకటరమణ, టిడిపి పార్లమెంటరీ కార్యదర్శులు సుబ్బారెడ్డి, ధనుంజయ నాయుడు, మండల కార్యదర్శి బండ్ల రమేష్, నాయకులు ఆనంద నాయుడు, శ్రీనివాసులు రెడ్డి,కుమార్ రెడ్డి, మురళి, వెంకట్రామనాయుడు, ధనుంజయ నాయుడు, సరస్వతి, సుబ్రహ్మణ్యం, అన్సర్ భాష, రామ్మూర్తి, ప్రభాకర్, దేవేంద్ర, చంగల్రాయనాయుడు, నారాయణ స్వామి నాయుడు, మోహన్ దాస్ ,రమణ,త్యాగరాజు,నూర్ భాషా,అబ్బాస్,సర్దార్ ,మదన, రవి ,శంకర, హరికృష్ణ, మునికృష్ణ పాల్గొన్నారు.

కుప్పం ఆర్టీసీ డిపో సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - కుప్పం: కుప్పం ఆర్టిసి డిపో తనిఖీ నిమిత్తం వచ్చిన అన్నమయ్య జిల్లా, చిత్తూరు జిల్లా డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ ఎం. ఇబ్రహీం కుప్పం డిపో మేనేజర్ టికె స్వామి, టెక్నికల్ సిబ్బందితో డిపో పరిస్థితులను ఆరా తీశారు. చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ ,కుప్పం వైకాపా ఇంచార్జ్, వైకాపా జిల్లా అధ్యక్షులు భరత్ ఆదేశాలతో ఆదేశాలతో డీసీఎంఈ ని కలిసిన కుప్పం మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్ గారు, ఏఎంసీ చైర్మన్ విద్యా సాగర్, ఎమ్మెల్సీ భరత్ ఇచ్చిన లేఖ ద్వారా కుప్పం డిపో ప్రధానమైన సమస్యలను తెలియజేశారు. డిపో సమస్యలను వెంటనే పరిష్కరించలని వారు కోరారు. డీసీఎంఇ మాట్లాడుతూ అంశాలన్నీ పరిగణలోకి తీసుకొని అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. రేపు విజయవాడకు నూతన రెండు బస్సు సర్వీస్ లను పునరుద్దరిస్తామని తెలిపారు అని అన్నారు. కార్యక్రమంలో కుప్పం మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు,కో ఆప్షన్ మెంబెర్స్ ,గంగమ్మ గుడి డైరెక్టర్లు వైకాపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

భక్తుల సౌకర్యం కోసం మండపాలను అభివృద్ధి :టిటిడి తహసీల్దార్

విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర-వెదురుకుప్పం: పురాతనమైన మండపాలు, ఆలయాలు, కల్యాణ మండపాలను తిరుమల తిరుపతి దేవస్థానంలు అభివృద్ధి చేస్తున్నది హిందూధర్మ పరిరక్షణ కోసం భక్తుల సౌకర్యార్థమేనని టిటిడి తహసీల్దార్ లలితా అంజలి వివరించారు.మండలంలోని పచ్చికాపల్లం లోని తిరుపతి రోడ్డులోని మండపాలు కాలినడక భక్తుల సౌకర్యార్థం వినియోగం లో లేక మూత వేశారు.దీంతో భక్తులు ఇక్కట్లు పడుతున్న నేపథ్యంలో సెప్టెంబర్ 30 న విశాలాంధ్ర లో "టిటిడి మండపాల కు తాళాలు అన్న" శీర్షికన వార్త ప్రచురితమైన విషయం విదితమే.ఈ క్రమంలో టిటిడి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు టిటిడి తహసీల్దార్ బుధవారం పచ్చికాపల్లం లోని మండపాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్షలాది రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి చేసిన మండపాలను భక్తుల సౌకర్యార్థం వినియోగించాలని, తాళాలు వేయకూడదని అన్నారు.స్థానికులు అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసుకుని మండపాల బాగోగులు చూడాలన్నారు.హిందూధర్మ పరిరక్షణ ధ్యేయంగా సేవ చేయడానికి ముందుకు రావాల న్నారు. మండపాలు అభివృద్ధి కోసం దేవస్థానం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.రెండు మండపంలో ఒక దానిలో పంచాయితీ సామగ్రి గోడౌన్ గా వాడుకుంటున్న క్రమంలో స్థానిక పంచాయితీ కార్యదర్శి మోహన్ రావుతో చరవాణిలో ఆమె మాట్లాడి వెంటనే పంచాయతీ సామగ్రి తీసేయాలని ఆదేశించారు.లేకపోతే చర్యలకు సిఫార్సు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈఈ సురేష్ బాబు,ఏఈఈ లక్ష్మీపతి,తదితర సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

బోరు మోటార్లకు మీటర్లు - రైతు మెడకు ఉరితాళ్ళే

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులు టి జనార్దన్, కార్యదర్శి కే మునిరత్నం నాయుడు

విశాలాంధ్ర -పలమనేరు:పలమనేరు పట్టణ సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ నాడు ఎన్టీఆర్ ప్రభుత్వం రైతులకు హెచ్పికి రూ.50కే కరెంటు ఇచ్చింది. వైఎస్ఆర్ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి ఉచిత విద్యుత్ కు శ్రీకారం చుట్టారు. నేడు ఆయన తనయుడు ఆరు అడుగులు వెనక్కి వేస్తూ మోటార్లకు మీటర్లు పెటదామంటూరైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ప్రభుత్వ రైతు వ్యతిరేక దుర్మార్గపు ఆలోచనలకు ఆదిలోనే అడ్డుకట్ట వేయకపోతేరైతాంగరాయయానుకోవాల్సి వస్తుందన్నారు.దేశ ప్రజానీకానికే కాకుండా విదేశాలకు సైతం పండ్లు కూరగాయలు పూలు పట్టు ఉత్పత్తి చేస్తూ ఆదుకుంటున్నారు. రాయలసీమ రైతాంగం 80 శాతానికిపైగా బోరు బావుల కింద పంప్సెట్లతో వ్యవసాయం సాగిస్తున్నారు. తద్వారా రాష్ట్రరైతాంగానికి వ్యవసాయం తప్ప మరో పని చేతకానందున అప్పులు చేసి రెండు మూడు బోర్లు వేసి ఉద్యానవన పంటలు పండిస్తూఅరాకొర ధరలకు అమ్ముకునే దుస్థితి కొనసాగు తున్నదన్నారు. ఈ క్రమంలో బోర్లు ఫెయిలైతే అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతూతమ కుటుంబాలను అనాథలుగా చేస్తున్న సంఘటనలు రోజువారీ కోకొల్లలుగా మనముందున్నాయి.ఎలాంటి సాగు నీటి ప్రాజెక్టులు లేని సీమ రైతులను ఆదుకో నేందుకు ఉచిత విద్యుత్ మాత్రమే కాదు ఉచిత బోర్లు సైతంప్రభుత్వం వేయాల్సివుందన్నారు. అయితే నేటి జలకళ పథకం రైతులకు పగటికలగా మారిపోయిందన్నారు. ఎంతో ఆర్భాటంగా బోరు బండ్లుకలెక్టర్ ఆఫీసు ముందు ప్రదర్శనగా వుంచి నేడు ఐదు శాతం రైతులకు కూడా బోర్లు వేయని దుస్థితి నెలకొం దన్నారు. ఇటువంటిపరిస్థితుల్లో రైతాంగానికి ఎంతో కొంత ఉపశమనంగా వుంటున్న ఉచిత విద్యుత్ కు మంగళం పాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంవద్ద కేవలం రూ.30 వేల కోట్ల అదనపు అప్పు కోసమే పంప్సెంట్లకు మీటర్లు పెట్టేందుకు బరితెగించిందన్నారు. రాష్ట్రంలో అన్ని రాజకీయపార్టీలు రైతు సంఘాలు వద్దంటున్నా పక్క రాష్ట్రాలైన తెలంగాణ తమిళనాడు ప్రభుత్వాలు సైతం పెట్టకపోయినా ప్రజలపై రూ. 6వేల కోట్ల భారం మోపి 18 లక్షల మీటర్లు పెడతామంటూ ఊదరగొడుతోందన్నారు. తద్వారా కోటి మంది రైతుల పాలిట శాపంగామారుస్తున్నదన్నారు. పలు దపాలు కరెంటు ఛార్జీలు పెంచిన ప్రభుత్వం ప్రజలపై నాలుగైదు రెట్ల భారం ఛార్జీల మోత బాదుతూనేవస్తున్నారు. ఈ నేపథ్యంలో మీటర్ల ఖర్చు బిల్లులు తామే కడతామని నాటకాలాడటమంటే రైతులు నమ్మే పరిస్థితి లేదు. గ్యాస్ సబ్సిడీవిషయంలో కేంద్రం చేసిన దగా రైతాంగం నేటికీ మరచిపోలేదు. కనుక మీటర్లు పెట్టడం మానుకోవా లంటూ నవంబర్ 11వ తేదీన పలమనేరు కరెంటు ఆఫీసు వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగే సత్యాగ్రహంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతంచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పరిసర ప్రాంతాల్లోని రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పలమనేరు పట్టణ కార్యదర్శి సుబ్రహ్మణ్యం మంజునాథ్ బాబు పిలుపునిచ్చారు.

జిడి నెల్లూరు పోలీస్ స్టేషన్ సందర్శించిన డిఎస్పీ

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు మండలంలోని పోలీస్ స్టేషన్ బుధవారం ఉదయం కొత్తగా నిలిమితులైన డిఎస్పి శ్రీనివాసమూర్తి సందర్శించారు ఈ సందర్భంగా ఆయనకు గంగా ధర నెల్లూరు స్టేషన్ లోని ఎస్సై శ్రీనివాసరావు పోలీస్ సిబ్బంది ఘనంగా సత్కరించారు

సూక్ష్మనీటి సాగుపథకంపై ఆర్బీకే సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర - చౌడేపల్లె : చౌడేపల్లె మండల భవన సముదాయం నందు బుధ వారం పుంగనూరు నియో జకవర్గం మండలాలైన పుంగ నూరు, చౌడేపల్లి, సోమల,సదుం,పులిచర్ల,రొంపిచర్ల మరియు గంగవరం, పెద్ద పంజాని మండలాల రైతు భరోసా సిబ్బంది అందరికి (ఏపీఎంఐపీ- డ్రిప్ ఇరిగేషన్) సూక్ష్మనీటిసాగు పథకం గురించి విపులంగా శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యానవన అధికారి మరియు జిల్లా ఏపీఎంఐపీ పీడీ మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుభరోసా సిబ్బంది వారి పరిధిలో ఉన్న రైతులందరికీ సూక్ష్మనీటి సాగుపథకం అందేలా త్వరిత గతిన చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీ ఏపీడీ రమణారెడ్డి,పుంగనూరు ఏడీఏ శివకుమార్,ఉద్యాన అధికారిణి సంతోషి కుమారి మరియు ఆర్ బీకే సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే గర్భిణీలకు ఆరోగ్యం

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లె : మండల కేంద్రంలోని బైరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో బుధువారం మధ్యాహ్నం మండల కేంద్ర గర్భిణీ స్త్రీలు కు మహతి ఫౌండేషన్ చేర్మెన్ నాగరాజు చేతుల మీదగా పౌష్టికాహారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పౌష్టికాహారం అనేది గర్భిణీ స్త్రీలుకు మొదటి ప్రాధాన్యత, భవిష్యత్తులో ఆరోగ్యంగాతల్లి,శిశువు జీవించాలంటే కచ్చితంగా ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి. సమయానికి పౌష్టికాహారం తీసుకోకుండా ఆరోగ్యం పై అజాగ్రత్త వహిస్తే ఏదో ఒక లోపం గల బిడ్డకు జన్మనివ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహతి ఫౌండేషన్ ,శ్రీనివాసులు, రవి, చిన్నపయ్య,సరవన,డాక్టర్ విజయచంద్రన్, షాలినీ, హెల్త్ ఎడ్యుకేటర్ ,ఏఎన్ఎమ్స్, ఆశ వర్కర్లు ,108 సిబ్బంది రవి శంకర్ ,శిల్పా, హేమాగిరి ,సిబ్బంది పాల్గొన్నారు.

డిఎస్పీని ఘనంగా సన్మానించిన జర్నలిస్టులు

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: మండలంలోని పోలీస్ స్టేషన్‌కు మొదటిసారిగా డిఎస్పీగా పదవిని చేపట్టిన తర్వాత గంగాధర పోలీస్ స్టేషన్‌కి విచ్చేసిన శ్రీనివాస మూర్తికి ఘనంగా జర్నలిస్టులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జయప్ర కాష్ రమేష్ నీరజాక్షులు జయచంద్ర నాయుడు సుధాకర్ శివ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు

కమీషనర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి

విశాలాంధ్ర - చిత్తూరు: మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు నగరపాలక సంస్థ కమిషనర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేని పక్షంలో దశల వారి ఆందోళనలు చేపడుతామని ఆం.ప్ర. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జోరేపల్లి రామచంద్ర డిమాండ్ చేశారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేట్ కార్పొరేషన్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశంలో సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి చిత్తూర్ నగరపాలక సంస్థ మున్సిపల్ మున్సిపల్ కార్పొరేషన్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు, నగర కార్యదర్శి వి సి గో,పీనాథ్, ఏఐటీయూసీ నగర కార్యదర్శి సత్యమూర్తి, నాయకులు, మణి, దాసరి చంద్ర ,మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు వాసు, జయశంకర్, వినాయక, పరదేశి, సుగుణ, సుకన్య, సురేష్, వినోద్, వినాయక తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్‌గా హరీష్ రెడ్డి



విశాలాంధ్ర - ఐరాల : పూతలపట్టు నియోజకవర్గం సేవాదళ్ కన్వీనర్ గా ఐరాల మండలం కు చెందిన హరీష్ రెడ్డి ని నియమించడం జరిగింది. పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు మంగళవారం విలేకరుల సమావేశంలో నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ గా హరీష్ రెడ్డిని ప్రకటించి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హరీష్ రెడ్డి మాట్లాడుతూ తనమీద నమ్మకంతో అధిష్ఠానం తనమీద ఉంచిన బాధ్యతను శ్రమ వంచన లేకుండా పార్టీ కోసం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలియజేశారు. అలాగే సేవాదళ్ కన్వీనర్ గా తనమీద నమ్మకంతో పదవి అప్పగించిన పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్. బాబు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. బాధ్యతతో తనపై నమ్మకం ఉంచి సహకరించిన వైసిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మండల్ మీట్‌లో స్వరం పెంచిన సర్పంచులు

అలైన్ మెంట్ మార్పుపై ఎంపీ రెడ్డెప్ప హామీ

విశాలాంధ్ర - వి.కోట: మండల కేంద్రంలోని శ్రీశక్తి భవనం లో బుధ వారం ఎంపీపీ యువరాజ్ అధ్యక్షతన జరిగిన జరిగిన మండల సర్వసభ్య సమావేశం లో హాజరైన చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప కు మండలంలోని పద్దెనిమిది పంచాయతీల సర్పంచులు వి. కోటకు మంజూరైన బైపాస్ ను కర్నాటక మీదుగా మార్చడంపై మండల అభివృద్ధి కుంటు పడుతుందని మండలం మీదుగానే బైపాస్ కావాలని స్వరం పెంచారు. దీంతో స్పందించిన ఎంపీ రెడ్డెప్ప పార్లమెంటులో ఈ విషయం లేవనెత్తి ఈ విషయం నితీన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లి మండలం మీదుగా బైపాస్ కోసం ప్రయత్నం చేయనున్నట్లు హామీ ఇచ్చారు. సమావేశానికి హాజరైన ఎన్. హెచ్ జే. ఇమంజులను ప్రజా ప్రతినిధుల ప్రమేయమే లేకుండా మార్చడంపై సభ్యులు నిలదీశారు. అలాగే రెస్కో పరిధిలో వస్తున్న అధిక విద్యుత్ బిల్లులు వస్తుండటంతో అనేక మంది ప్రభుత్వ పథకాలకు దూరమౌతున్నారని సభ్యులు అధికారులను నిలదీశారు యం.పి.రెడ్డెప్ప సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకుపోవలసిన బాధ్యత మీ అదరిపై ఉందని తెలిపారు. తహశీల్దార్ సీతారాం మాట్లాడుతూ 26 వేల ఎకరాల్లో శ్యాటి లైట్ సర్వే పనులు పూర్తిచేసామని ఇల్లు లేని ప్రతి ఒక్కరికి 90 రోజుల్లో ఇల్లు ఇచ్చే విధంగా చేస్తామని తెలిపారు. ఎంపిపి యువరాజ్ మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రజాప్రతి నిధులు సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరి స్తానని తెలిపారు. సమావేశంలో వైస్ ఎంపిపిలు లక్షణ్ రెడ్డి, డా.తమీం ఖాన్, రాష్ట్ర రోడ్డు రవాణా అభివృద్ధి డైరెక్టర్ బాలగురునాథ్, జిల్లా పరిషత్ ముఖ్య సలహాదారు ఎస్.ఎ.గౌస్, పిఏసియన్ ఛేర్మెన్లు దవనం భక్త, గోపి రెడ్డి, ఎంపిడి వోబాలాజీఏపివోఅశోక్ రెడ్డి,ఎంఈవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కలెక్టర్ గారూ... జర స్పందించరా....

వి. కోటలో కుదువ దుకాణాలకు ఏళ్ల తరబడి లైసెన్సులు లేవు

విశాలాంధ్ర - వి.కోట: మూడు రాష్ట్రాల కూడలిలో ఉన్న వి. కోట మండల కేంద్రంలో పదుల సంఖ్యలో ఉన్న కుదువ దుకాణాలకు ఏళ్ల తరబడి లైసెన్సులు లేవు. రాజస్థాన్ కు చెందిన అనేక మంది ఇక్కడే స్థిర పడి కుదువ దుకాణాలనే వృత్తిగా చేసుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలోనే తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల లో జరిగే దొంగతనాలకు సంబంధించిన దొంగ బంగారాన్ని ఇక్కడి కుదువ దుకాణాలలోకుదువ పెట్టడం అలాగే అమ్మడం లాంటి సంఘటనలు కో కొల్లలుగా జరిగాయి. వీటి రికవరీ కోసం పక్క రాష్ట్రాల పోలీసులు తరచూ మండలానికి చేరుకొని దొంగ నగల కోసం వస్తూ పోతుంటారు. ఇక్కడ రికవరీలో కూడా కుదువ దుకాణదారులతో చేతివాటం చూపుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఇందులో భాగంగానే బుధవారం బెంగళూరులోని రామ్మూర్తి నగర్ లో జరిగిన ఓ దొంగతనం కేసులో దొంగలను తీసుకొని అక్కడి పోలీసులు మండలానికొచ్చారు. స్థానికంగా ఉన్న రెండు రాజస్థానీయుల కుదువ దుకాణాలలో సుమారు 250 గ్రాముల బంగారం రికవరీ చేసినట్లు తెలుస్తోంది. సంబంధిత అధికారులు ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న కుదువ దుకాణాల పై చర్యలు చేపట్టాల్సి ఉంది.

జీడీ నెల్లూరు ఇన్చార్జి ఎమ్మార్వోగా బాబు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: జీడి నెల్లూరు ఇంచార్జ్ ఎమ్మార్వో గా పాలసముద్రం ఎమ్మార్వో కే బాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు సార్ నీకు ఎమ్మార్వో కొన్ని అనివార్య కారణాలతో వారం రోజులు పాటు సెలవు పెట్టారు ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు కే బాబును ఇంచార్జ్ ఎమ్మార్వో గా నియమించారు.

ప్రశాంతంగా ముగిసిన డైట్ కౌన్సిలింగ్

విశాలాంధ్ర - కార్వేటినగరం: జిల్లా విద్యా శిక్షణా సంస్థలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన డైట్ రెండో విడత కౌన్సిలింగ్ బుధవారం ప్రశాంతంగా ముగిసిందిని సూపరింటెండెంట్ కృపావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు నిర్వహించిన కౌన్సిలింగ్కు వివిధ జిల్లాల నుంచి వచ్చిన 22మంది అభ్యర్థుల ఓరిజినల్ సర్టిఫికేట్లను పరిశీలించి ఆన్లైన్ నందు నగదు చెల్లించిన వారికి వారు ఎంపిక చేసుకున్న కళాశాలలకు ప్రవేశ పత్రాలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇళంగోవన్, దేవాప్రసాద్, జూనియర్ సహాయకులు పరుషోత్తం పలువురు పాల్గొన్నారు.

పేరుకు నోచుకోని పశువైద్యశాల

విశాలాంధ్ర - పాలసముద్రం : మండలంలోని పాలసముద్రం పశువైద్యశాల రెండేళ్ల క్రితం నిర్మించారు అదేవిధంగా అందులో విధులు కూడా నిర్వహిస్తున్నారు అయినా భవనానికి పేరు కూడా రాయలేదంటే ఇంతకన్నా అసమర్థత మరొకటి ఉండదు అదేవిధంగా నిత్యం మారుమూలల గ్రామాల నుంచి పశు వైద్యం కోసం రైతులు వస్తుంటారు కానీ పశు వైద్యశాల ఎక్కడ ఉందో తెలియక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించి కనీసం భవనానికి పేరైన పెట్టాలని రైతులు కోరుతున్నారు.

సుబ్రమణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం స్కంద పుష్కరిణి సమీపంలోనే కుమారగిరి వద్ద వెలసి ఉన్న సుబ్రమణ్య స్వామి ఆలయంలో బుధవారం అభిషేకాలు పూజలు నిర్వహించారు. కీర్తిక సందర్భంగా భక్తులు కావడులు ఎత్తి మొక్కు బండ్లు తీర్చుకున్నారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కేశవరెడ్డి కమిటీ సభ్యులు కుప్పారెడ్డి, పైని రెడ్డి కుమార్ అచారి వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పాళెంలో ఉపాధి సామాజిక తనిఖీ గ్రామసభ

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం పాళెం లో బుధవారం ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ గ్రామ సభ సర్పంచ్ బడిగనేని సరస్వతి అధ్యక్షతన నిర్వహించారు .ఈ సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంతో గ్రామాలలో మౌలిక వసతులు సమకూరుతున్నాయని కూలీలకు 100 రోజులు పని కల్పించడం జరుగుతున్నదని అన్నారు. అనంతరం డి ఆర్ పి మనోహర్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో జరిగిన పనులు సరిహద్దు కందకాలు, రోడ్లు, ఫారం పండ్ లు, హార్టికల్చరల్ ప్లాంటేషన్ ను పరిశీలించడం జరిగిందన్నారు. సభ అధ్యక్షతన డి ఆర్ పి సామాజిక తనిఖీ నివేదికను చదివి వినిపించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిటిసి బడిగనేని మునీశ్వర, ఎస్.ఆర్.పి సుబ్బారావు, కార్యదర్శి రమేష్ బాబు, టి .ఏ మోహన్ బాబు, సంఘమిత్ర శ్రీలత,ఎఫ్ ఏ శారద ,రైతులు, కూలీలు పాల్గొన్నారు.

వృద్దులకు అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరంకు చెందిన మునిరామయ్య భార్య ధనలక్ష్మి మూడవ వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో బుధవారం వారి కుటుంబ సభ్యులు లక్ష్మి నారాయణ, రఘు, శ్రీహరి, లత, అలుడు సుధాకర్ రాజు, ఆధ్వర్యంలో అన్నదానం, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అదే విధంగా వృద్ధాశ్రమంనకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో రాస్‌కోఆర్డినేటర్ ప్రకాష్ పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేయండి

విశాలాంధ్ర- పాలసముద్ర : మండలంలోని పాలసముద్రం హౌసింగ్ కాలనీని ఇంటి నిర్మాణ పనులను బుధవారం నాడు డి ఈ వెంకటేశ్వర్లు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 21వ తేదీన జగనన్న కాలనీ సామూహిక గృహప్రవేశాలు జరగాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్ణయించారని అందువలన ప్రతి ఒక ఇంటి నిర్మాణం నిర్ణీత సమయంలోపల పనులు పూర్తిచేసి గృహప్రవేశానికి సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆయన ఆదేశించారు ఇందులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు కార్యక్రమంలో ఎంపీడీవో విద్యావతి ఏఈ దాము ఎంపీపీ శ్యామల శివ ప్రకాష్ రాజు జడ్పిటిసి అన్బలగన్ వర్క్ ఇన్స్పెక్టర్ బాబు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు యశ్వంత్ అక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

మైక్రో ఇరిగేషన్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పలమనేరు: స్థానిక సిఎల్ఆర్సి భవనంలో పలమనేరు డివిజన్ స్థాయి రైతు భరోసా కేంద్రం సిబ్బందికి మైక్రో ఇరిగేషన్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పీడీ మధుసూదన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రం సిబ్బందికి డ్రిప్ ఇరిగేషన్ పై రిజిస్ట్రేషన్ ప్రథమ తనిఖీ అంతిమ తనికి పై శిక్షణఇచ్చారు. రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీడి రమణారెడ్డి, ప్రసన్నలక్ష్మి, డిపు ప్రియా, ఏవో సంధ్య పాల్గొన్నారు.

సీజ్ చేసిన వాహనాలు వేలం

విశాలాంధ్ర-పలమనేరు: స్థానిక ఆర్టీసీ గ్యారేజ్ నందు ఎన్నో ఏళ్లుగా సీజ్ చేసిన వాహనాలు ఎట్టికెలకు చిత్తూరు ఉప రవాణా శాఖ అధికారిడీ టీ సి బసిరెడ్డి ఆదర్యంలో 26 వాహనాలు బహిరంగ వేలం వేయడం జరిగింది. ఇందులో లారీలు 4కార్లు4 దిచక్ర వాహనాలు 10మూడు చక్రాల లగేజీ ఆటో వాహనాలు 8లకు వేలంపాటను నిర్వహించినట్లు పలమనేరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ తెలిపారు.

క్యూఎస్ ఆసియా ర్యాంకింగ్స్‌లో

ఎస్వీయూకు ఏపీలో అగ్రస్థానం

- ఉపకులపతి ఆచార్య రాజారెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం క్యూఎస్ ఆసియా ర్యాంకింగ్స్‌లో ఆంధ్రప్రదేశ్ (ఏపీ) నందు అగ్రస్థానంలో నిలిచిందని బుధవారం వర్శిటీ ఉపకులపతి ఆచార్య కె.రాజారెడ్డి వెల్లడించారు. క్యూఎస్ ఆసియా యూనివర్సిటీస్ ర్యాంకింగ్-2023లో ఆంధ్రప్రదేశ్ లోని రాష్ట్ర విశ్వ విద్యాలయాల కంటే ముందు వరుసలో ఎస్వీయూ 351-400 స్థానాన్ని సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ పరిశోధన స్థాయి, పరిశోధనా పత్రాల సైటేషన్ సంఖ్య, బోధన, పరిశోధనా రంగాల్లో నాణ్యత, ప్రయోజనీయత వంటి వాటిని కొలమానంగా తీసుకొని జరిగిన శాస్త్రీయ అధ్యయనంలో ఎస్వీయూ బహుముఖీన ప్రతిభ ప్రదర్శించి ఈ ఉత్తమ ర్యాంకును కైవశంచేసుకుందన్నారు. ఆసియాలోని 760 విశ్వవిద్యాల యాల అభివృద్ధి సూచికలను పరిశీలించిన తర్వాత ఎస్వీయూ ఆంధ్రప్రదేశ్ లో ప్రథమ స్థానం, ఇండియాలో 44 వ ర్యాంకు, ఆసియాలో 351-400 ర్యాంకు పొందినట్లు క్యూఎస్ ఆసియా ర్యాంకింగ్ సంస్థ ప్రకటించిందన్నారు. అంతేకా కుండా ఎస్వీయూ సైటేషన్లలో 22, ఔట్‌బౌండ్ ఎక్సేంజ్ లో 62.5, ఇన్ బౌండ్ ఎక్సేంజ్ లో 31.5, అధ్యాపక-విద్యార్థి రేషియోలో 29.6, అధ్యాపకుల పిహెచ్ డి విషయంలో 95.5 పాయింట్లను సాధించడం గర్వించదగ్గ విషయమని ఆయన వివరించారు. ఈ విజయానికి కారణమైన బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక, విద్యార్థి బృందాన్ని ఈసందర్భంగా ఉపకులపతి ఆచార్య రాజారెడ్డి అభినందించారు.

పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ప్రభుత్వ విప్,చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలను తిరుచానూరులో బుధవారం సర్పంచ్ కె.రామ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకునిపంచాయతీసిబ్బంది,సచివాలయసిబ్బంది, ఏఎన్ఎంలు, వాలంటీర్లు, కార్మికులకు సర్పంచ్ రామచంద్రా రెడ్డి దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేను ప్రజలు దీవించాలని కోరారు.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ,పద్మావతి అమ్మవార్ల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుతూ గ్రామపంచాయతీ సిబ్బంది తరపున,పంచాయతీ ప్రజల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజే శారు.అలాగే నవజీవన్ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్య క్రమంలో తిరుచానూరు ఎంపిటిసి నరేష్ రెడ్డి, బ్రాహ్మణపట్టు ఎంపీటీసీ యోగానంద రెడ్డి,తిరుచానూరు పంచాయతీ వార్డు మెంబర్లు మునీంద్ర,వాసు,చంద్రశేఖర్, వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలను పరిశీలించిన అట్రాసిటీ కమిటీ సభ్యులు కూరపాటి

విశాలాంధ్ర - గూడూరు : చిల్లకూరు మండలం చిల్లకూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠ శాలను బుధవారం గూడూరు డివిజన్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కూరపాటి రవీంద్ర బాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలప్రధానోపాధ్యాయులు కోదండరామయ్యను ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల వివరాలను అడిగితెలుసుకున్నారు.పిల్లలహాజరుమెరుగుపరచేదిశగాచర్యలుచేపట్టాలనిసూచించారు. అదేసమ యంలో ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన మధ్యాహ్న భోజనాన్ని తనిఖీచేశారు. పిల్లలందరూ తప్పక మధ్యాహ్న భోజనం స్కూల్‌లోనే తినే విధంగా అవగానకల్పించి, రుచిక రమైనవం టలు తయారుచేసిన వంటవారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరులో రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ప్రతినెలా 9వ తేదీన నిర్వహించు రోటరీ చేయూత కార్యక్రమానికి గూడూరు డీఎస్ఆర్ కమ్యూనిటీ హాల్ లో క్లబ్ ప్రెసిడెంట్ బండి రెడ్డి అధ్యక్షతన ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్ ప్రజేంద్ర రెడ్డి తన పెళ్లి రోజుని పురస్కరించుకుని చేయూత కార్యకమానికి దాతగా వ్యవహరించారు. కార్యక్రమంలో సీనియర్ రొటేరి యన్స్ ఎల్లసిరి గోపాలరెడ్డి, శ్రీకంటి రామ్మోహన్, పూర్వ ప్రెసిడెంట్ రాఘవరెడ్డి, వాసు, రొటేరియన్స్ హరనాథ్ రెడ్డి, సుబ్రమణ్యం, శివప్రసాద్, బలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మయూరి శ్యామ్‌కు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర - గూడూరు : రోటరీ క్లబ్ జోన్ అసిస్టెంట్ గవర్నర్‌గా ఎంపికైన డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్‌ను రాష్ట్ర యాదవ యువత అధ్యక్షులు కొల్లు మధుబాబు యాదవ్, అఖిల భారత యాదవ మహా సంఘం అధ్యక్షులు లలితారామ్, ఉపాధ్యక్షులు పద్దాల గోపాల్ యాదవ్, మైథిలా హాస్పిటల్ అధినేత ఎల్‌వీ. రమణబాబు బుధవారం ఘనంగా సన్మానించారు. గూడూరు ఇండియన్ సివిల్ సర్వీస్ రోడ్డులోని మయూరి శ్యామ్ నివాసంలో నిర్వహించిన అభినందన కార్యక్రమానికి అతిథులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మయూరి శ్యామ్ యాదవ్ సేవలను కొనియాడారు. డీఆర్‌యూసీసీ సభ్యులుగా ఎంపికై రైల్వే సమస్యల పరిష్కారానికి కూడా ఆయన ఎంతో కృషి చేస్తున్నారని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో యాదవ మహా సంఘం నాయకులు మధు ,పులిమి శ్రీనివాసులు, స్టీల్ ప్లాంట్ అధినేత రమేష్ బాబు, కొప్పోల నాగభూషణం, అఖిల భారత యాదవ మహా సంఘం తిరుపతి జిల్లా కార్యదర్శి ముని రామ్ తదితరులు పాల్గొన్నారు.

సిమెంటు బల్లల వితరణ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్ వీల్ క్లబ్‌ల ఆధ్వర్యంలో బుధవారం సిమెంట్ బల్లల వితరణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సొసైటీ లోని మహాలక్ష్మి గుడిలో మూడు సిమెంట్ బెంచీలను డాక్టర్ రోహిణి చేతులమీదుగా అందించారు. ఆంధ్ర మహిళా మండలి ప్రెసిడెంట్ సుప్రభా రెడ్డి, సెక్రెటరీ జీవనిరెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల మధ్య ఉన్న

వైన్ షాపును తక్షణమే మూసివేయాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి నగరంలో విశ్వవిద్యాల యాలు, ప్రభుత్వ కార్యాల యాల మధ్య నడపబడుతున్న వైన్ షాపును తక్షణమే మూసివేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 4 గంటలకి టౌన్ క్లబ్ ఎదురుగా ఇంద్రానగర్ లో ఉన్న వైన్ షాప్ ను మూసివే యాలని వైన్ షాప్ ఎదురుగా ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా పి. మురళి మాట్లాడుతూ తిరుపతి నడిబొడ్డున ఎస్పీ కార్యాలయం అనుకొని విశ్వవిద్యాల యాల మధ్య నిరంతరం వేలాదిమంది విద్యార్థులు సందర్శిస్తున్న ప్రాంతంలో వైన్ షాప్ పెట్టడం వల్ల స్థానికంగా ప్రజలు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యపానం నిషేధం చేస్తాం అని చెప్పి అధికారం లేక వచ్చిన తర్వాత విచ్చలవిడిగా ప్రభుత్వమే వైన్‌షాపులు ఏర్పాటు చేసి జనాలు రద్దీగా ఉన్న ప్రాంతంలో మద్యం అమ్మడం వల్ల తాగేసిన రౌడీ మూకలు ప్రజలపై దాడులు చేస్తున్నారని అన్నారు. స్థానికంగా ఉన్న ప్రజలు విద్యార్థులు కమ్యూనిస్టు పార్టీ దృష్టికి తీసుకురావడంతో తక్షణమే మూసివేయాలని ధర్నా చేపట్టడంతో స్పందించిన పోలీసులు మూసి వేయడం జరిగింది అన్నారు. ప్రజలకు విద్యార్థులకు ఇబ్బంది జరిగే విధంగా మల్లా తెరిచిన భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యక్షంగా దాడి చేసి వైన్ షాప్ ని పగలగొడతామని హెచ్చరించారు. తక్షణమే ఎస్పీ గారు కలెక్టర్ గారు స్పందించి వైన్ షాప్ ని మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నదియా, మంజులమ్మ, రత్నమ్మ, కే వై రాజా, ఉదయ్ కుమార్, కాలయ్య ,రాజశేఖర్ ,నాగరాజు ,అల్లా బాషా, వెంకటేష్ ,రాము ,నాగరాజు, వినయ్, సురేష్, బాలాజీ, శ్రీకాంత్ రెడ్డి, ఆది, సూరి, ప్రమీల, విజయ, పార్వతమ్మ ,అలివేలమ్మ, సత్య ,సరిత ,అఖిల తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం ఉపాధి పనులు కల్పించాలి: ఎంపీడీవో

విశాలాంధ్ర -దొరవారిసత్రం : వంద శాతం కుటుంబాలకు 109 రోజులు తప్పకుండా పని కల్పించాలనీ ఎంపీడీవో సింగయ్య అన్నారు బుధవారం దొరవారి సత్రం మండల సర్వసభ్య సమావేశం మందిరంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో సింగయ్య మాట్లాడుతూ ఇప్పటికి దొరవారిసత్రంలో 452 కుటుంబాలకు మాత్రమే 100 రోజులు పని కల్పించడం జరిగిందనారు.ఆధార్ మ్యాపింగ్ పెండింగ్‌లో ఉన్నజాబ్ కార్డులన్నింటికి వెంటనే ఆధార్ మ్యాపింగ్ చేయించాలనారు. ఏరియా ఆఫీసర్ యాప్ ద్వారా పనులను పర్యవేక్షించుట లోనూ జిల్లా స్థాయిలో దొరవారిసత్రం మండలం మొదటి స్థానంలో ఉంచినందున ఎపిఒ మరియుఇసివిజయభాస్కర్ మరియు మునీంద్రల ను ప్రత్యేకంగా అభినందించారు.వీరికి పలు సూచనలు సలహాలు అందజేశారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-కోట: కోట పంచాయతీ పరిధిలోని శ్యామసుందరపురం గ్రామానికి చెందిన సమన్వయ సేవా సమితి దాతృత్వంతో బుధవారం పేదలకు వృద్ధులకు దుప్పట్లుపంపిణీ,అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీటీసీ సభ్యుడు షేక్ షంషుద్దీన్ పాల్గొని దుప్పట్లు పంపిణీ చేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమన్వయ సేవా సమితి ప్రతిఏటా పేదలకు తమవంతు సాయంగా అందచేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటర మణమ్మ,మల్లీశ్వరి, షంషాద్,తదితరులు పాల్గొన్నారు.

నేలపట్టు కేంద్రాన్ని సందర్శించిన పిసిసిఎఫ్

- పర్యటకులకు వసతులు కల్పించండి

విశాలాంధ్ర - దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని నేలపట్టు పక్షుల సంరక్షణ కేంద్రాన్ని బుధవారం పిసిసిఎఫ్ వై మధుసూదన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా నేలపట్టు కేంద్రంలో విడిది చేసి ఉన్న విదేశీ విహంగాలను పరిశీలించారు. పక్షుల కేంద్రంలో ఉన్న వివిధ పక్షులను వాటి స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పిసిసిఎఫ్ మధుసూదన్ రెడ్డి అక్కడ పనిచేసిన సిబ్బందిపై మండిపడ్డారు. వేల సంఖ్య వచ్చే పర్యాటకులకు కనీస సౌకర్యాలు కనిపించడం లేదనారు. ముఖ్యంగా సుదీర ప్రాంతాల నుంచి వచ్చే సందర్శకులకు కచ్చితంగా సౌకర్యాలు కల్పించాలనారు. ముఖ్యంగా ఎప్పటికప్పుడు కేంద్రంలో కొత్త పక్షులు ఏమైనా వస్తున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలిస్తూ ఉండాలని అధికారులకు సూచించారు. వీరితోపాటు తిరపతి సి సి ఎఫ్ నాగేశ్వరరావు, సూళ్లూరుపేట, నెల్లూరు డీఎఫ్ఓలు శ్యామల్, చంద్రశేఖర్, శ్రీనివాసులు, రేంజర్ లు వరప్రసాద్, రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.

కోలా కుటుంబాన్ని పరామర్శించిన తిరుపతి ఎంపీ

విశాలాంధ్ర- వెంకటగిరి : ఇటీవల తిరుపతి నుంచి తన స్వగ్రామం వెళ్తూ మర్రిగుంట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన వెంకటగిరి రూరల్ జడ్పీటీసీ సభ్యుడు కోలా వెంకటేశ్వర్లు, దొరేటి రమణయ్య నాయుడు కుటుంబాలను కె.ఉప్పరపల్లి గ్రామంలో స్థానిక శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డితో కలిసి తిరుపతి ఎంపీ గురుమూర్తి పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు, వారి స్వగృహంలో కోలా వెంకటేశ్వర్లు గారి చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ కోలా వెంకటేశ్వర్లు గారి మృతి పార్టీకి తీరని లోటని ఆయన మరణంతో దిగ్భ్రాంతికి గురయ్యానని వారి కుటుంబ సభ్యులకి అండగా ఉంటామని చెప్పారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర - వెంకటగిరి : కార్మిక సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి ఆఫీసులో విలేకరుల సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ కార్మిక సమస్యలు చెత్తకుప్ప లాగా పేరుకొని పోతున్నాయి కానీ సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం చూడడం లేదు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను మన ప్రభుత్వం వస్తే పర్మినెంట్ చేస్తామన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నేటికీ పర్మినెంట్ చేయకుండా పోవడం దారుణం, 60 సంవత్సరాలు నిండిన కార్మికులను తొలగించిన ఆప్కాస్ విధా నంలో కార్మికుల కుటుంబంలో నుండి ఒకరికి ఉద్యోగం కల్పించాలని, వారి పేర్లను ఆప్కాస్ విధానంలో నమోదు చేయాలని 60 సంవత్సరాలు నిండిన కార్మికుల ఉద్యోగం తీసివేసిన కార్మికుల కుటుంబములను ఆదుకోవాలనిఆయన మాట్లా డారు కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి అన్నారు మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి లేని ఎడల కార్మికులంతా ఏకమై ఉద్యమ బాట తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కల్లూరు జాన్ మరియు నియోజకవర్గ కార్యదర్శి వడ్డేపల్లి చంగయ్య టౌన్ సెక్రటరీ డక్కిలి శివ, కార్మికులు బాలాజీ,నరేష్ సుబ్రహ్మణ్యం, ప్రసాద్, నాగేశ్వరరావు, చంగల్ రాయుడు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ న్యాయంఅందాలి: న్యాయమూర్తి బేబీరాణి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ప్రతి ఒక్కరికీ న్యాయం అందాలని శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి బి.బేబీరాణి అన్నారు. శ్రీకాళహస్తి న్యాయస్థానం ఆవరణలో బుధవారం జాతీయ న్యాయ సేవ దినోత్సవంనిర్వహించారు. ఈసందర్భంగా న్యాయమూర్తి బేబీరాణి మాట్లాడుతూ... ఉన్నత న్యాయ స్థానాల ఆదేశాలమేరకు ఆ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. న్యాయసేవలను పేద, బలహీన వర్గాలు, మహిళలు, చిన్న పిల్లలకు ఉచితముగా అందించడానికి 1987 లీగల్ సర్వీస్ యాక్ట్ ను 1995 నవంబరు 9న అమలు చేశారన్నారు. ఈ దినోత్స వం అందరూ జరుపుకోవాలన్నారు. అలాగే న్యాయ పరమైన సేవలపై అందరూ అవగాహన కలిగి ఉం డాలన్నారు. న్యాయ సేవ లు గ్రామస్థాయిలోకి వెళ్లి అవగాహన ఇవ్వాలని పారా లీగల్ వాలంటీర్లకు సూచించారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జినరేంద్రరెడ్డి,ఏపీపీజయశేఖర్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.ప్రసాద్,సీనియర్ న్యాయవాది ఉదయనాథ్, శ్రీకాళహస్తి సబ్ డివిజన్ ఆర్డీవో రామారావు, శ్రీకాళహస్తి డీఎస్పీ విశ్వనాథ్, శ్రీకాళహస్తి మున్సి పల్ కమిషనర్ బాలాజీ నాయక్, వివిధశాఖలఉన్నతాధికారులు,లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు, బార్ అసోసియేషన్ సభ్యులు, పార లీగల్ వలంటీర్లు ,కోర్టుసిబ్బంది, పాల్గొన్నారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి ఆదేశాల మేరకు న్యాయవాదులు, పారా లీగల్ వలంటీర్లు బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని ఆర్.అనంతపురం, కనమనంబేడు గ్రామాలలో రైతులకు, గ్రామ ప్రజలకు న్యాయ సేవపై అవగాహన కల్పించారు.

ముచ్చివోలులో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి రూరల్: శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు ఉన్నత పాఠశాల ఆవరణలో రాష్ట్రీయ సేవా సమితి, టాటా ట్రస్టు సంయుక్తంగా బుధవారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరం గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాస్ సంస్థ టాటా ట్రస్ట్ వారి సహకారంతో గ్రామీణ ప్రాంతంలోని మహిళలకు ఉచితంగా వైద్యసేవలను అందిస్తూ... వారి ఆరోగ్యంపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టాటా ట్రస్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రెడ్డి కుమారి, డాక్టర్ భార్గవ్, వినిత, మెహతాజ్, అమ్ములు, శివ, చైతన్య, మధుసూదన్, రాస్ పొదుపు సంఘాల డైరెక్టరు నాగరాజు, ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేష్, ఫీల్డ్ అధికారి సుబ్బారావు, మురళీకృష్ణ, అనిమేటర్లు గౌతమి, జ్యోష్ణ, స్వరూప, హిమబిందు, నాగలక్ష్మి , క్లస్టర్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ సంక్షేమ పథకాలు గురించి వివరిస్తున్న ఎంపీడీవో

విశాలాంధ్ర -పెళ్లకూరు: మండలంలోని కానూరు సచివాల యం నందు నిర్వహించిన ఆయుష్మాన్ భారత్ సంక్షేమ పథకాలు గురించి సచివాలయ సిబ్బందికి వివరించిన జరిగి ంది. ప్రతి ఒక్కరికి పార్టీ తరపున కాకుండా సంక్షేమ పథకాలు అందరికీ అందాలి కంప్లైంట్ లు రాకూడదని సురేష్ బాబు సచివాల సిబ్బందికి వివరించడం జరిగింది. ప్రతి వాలంటరీ కూడా అందుబా టులో ఉండాలని సచివా లయ సిబ్బంది వివరించారు. ఉపాధి హామీ పనులు కూడా సరిగ్గా ఉండాలి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైలు నుండి పడి మహిళకు తీవ్రగాయాలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని రైల్వే జంక్షన్‌లో బుధవారం ఉదయం ఆరు గంటల సమయంలో ప్రమాదవ శాత్తు రైలు కిందపడి ఒక మహిళ తీవ్రంగా గాయపడి గూడూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది.బాధితురాలు సమాచారం మేరకు గూడూరు రెండో పట్టణ పరిధిలోని పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా నివాసముంటున్న దాశి రాజ కుమారి హైదరాబాద్ నుండి గూడూరుకు చార్మినార్ ఎక్స్ప్రెస్ రైల్లో ప్రయాణించింది. గూడూరు రైల్వే జంక్షన్ లో రైలు నిలిచిన సమయంలో రాజ కుమారి రైలు నుండి దిగపోతుండగా ప్రమాదవశాత్తు రైలు కిందపడి తీవ్రంగా గాయపడింది. ఆమెను రైల్వే పోలీసులు 108 వాహనంలో గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ఘనంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఎర్రవారిపాలెం : ఎర్రావారిపాలెం మండలం వైఎస్ ఆర్సిపి మండల్ కన్వీనర్ నాగా ర్జున రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్,తుడా చైర్మన్, టీటీడీ వార్డ్ మెంబర్, మనఎమ్మెల్యే చెవి రెడ్డి భాస్కర్ రెడ్డికి ఎర్వారి పల్లె మండ లంలోని ఎంపీటీసీలు సర్పంచులు వైఎస్ఆర్సిపి నాయకులు కలిసి చెవిరెడ్డి నివాసంలో భారీ కేక్‌కట్ చేసి మండలంలోనివైఎస్ఆర్సిపినాయకులతోకలిసిఎమ్మెల్యేచెవిరెడ్డికిజన్మదినశుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలోఎంపీపీ,జడ్పిటిసి,ఎంపీటీసీలు,సర్పంచ్లువైఎస్ఆర్సిపికార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా నాయకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి: ఎంపీపీ

- ఎస్వీయూలో ఘనంగా చెవిరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- తిరుపతి ఎస్వీయూ : తుడాచైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గొప్ప ప్రజా నాయకుడు తిరుపతి రూరల్ ఎంపీ చెవిరెడ్డి మోహి త్ రెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి. ఓబుళరెడ్డి నేతృత్వంలో చెవిరెడ్డిభాస్కర్‌రెడ్డి జన్మదిన వేడుకలు శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మోహిత్‌రెడ్డి భారీకేక్‌కట్‌చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మిఠా యిలు పంచిపెట్టడమేకాకుండ బాణసంచా కాల్చి సందడి చేశారు. అనంతరం ఎంపీపీ మోహిత్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే గానే కాకుండా ప్రజల హృద యాల్లో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. విద్యార్థి దశ నుంచే సామాజిక స్పృహతో అనేక ఉద్యమాల్లో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారని గుర్తు చేశారు. నిత్యం ప్రజల్లో ఉంటూ అనేక ప్రజా సమస్యల పరిష్కా రానికి కృషి చేశారని చెప్పారు. భవిష్యత్తు లోనూ ప్రజలకు అవసరమైన తోడ్పాటును ఇవ్వడానికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ యువజన విభాగం రాష్ట్రప్రధాన కార్యద ర్శిడాక్టర్ బి.ఓబుళరెడ్డి, వైఎస్ఆర్ విద్యార్థి విభాగం ఎస్వీ యూనివర్సిటీ అధ్యక్షుడు మణి, వివిధ విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల నాయ కులు ప్రదీప్, మురళీకృష్ణ, ఎర్రసానిసుబ్రహ్మణ్యంరెడ్డి,మహేంద్రనాయక్,హరిచౌహాన్,శివనాయక్,భాస్కర్‌యాదవ్,శివారెడ్డి,భార్గవ్ , నరసింహ, హరీష్, రఫీ, ముబారక్, భాషా, మల్లికార్జున, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేటలో హీరో మంచు మనోజ్ సందడి

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణంలో తెలుగు చలనచిత్ర యువకదానాయకుడు మంచు మనోజ్ బుధవారం సందడి చేశారు. బాలాయపల్లి మండలం,గొల్లపల్లి గ్రామంలో తన బంధువులు ఇంట ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళుతూ, నాయుడుపేట పట్టణానికి విచ్చేశారు అసిస్టెంట్ డైరెక్టర్ హేమంత్ చెర్రీతో కలిసి ఆయన అమరాగార్డెన్ వద్ద ఉన్న తన పెద్దమ్మ నిర్మలాదేవి సమాధి వద్దకు చేరుకుని, సమాధికి హారతులు ఇచ్చారు. పరిసరప్రాంత మహిళలు పెద్దఎత్తున సమాధివద్దకు చేరుకుని ఈకార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం ముక్కంబిక గుడివీ ధిలో ఉన్న ఆయన తన మేనత్త కౌశల్యాదేవి ఇంటికి చేరుకుని ఆమె క్షేమ సంవత్సరాలు తెలుసుకుని, ఆమెతో కాసేపు సరదాగా ముచ్చటించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, నాయు డుపేట తన అమ్మమ్మగారి ఊరు అనిఅన్నారు. నాయుడుపేటతో తనకు విడదీయరాని అనుబంధం ఉన్నదని అన్నారు. ఈపట్టణంలో బంధువులు,మిత్రులు పెద్దసంఖ్యలో ఉన్నారని వారందరిని కలుసుకోవడానికి తాను నాయుడుపేటకు విచ్చేసినట్టు తెలియజేశారు. ఈవేసవిలో తన తను నటించే చిత్రం ప్రారంభం కానున్నట్లు తెలియజేశారు. తాను సినిమాలలో నటించడానికి తీసుకున్న గ్యాప్, తాను ఇష్టపడే తీసుకున్నానని ఈసందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఆయనతో సెల్ఫీలు దిగడానికి స్థానిక యువత ఆసక్తి చూపారు.

ఓటు హక్కు నమోదు కొరకు అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట పట్టణపరిధిలో బుధవారం మండల తాసిల్దార్, పాఠశాల విద్యార్థులతో కలిసి ఓటుహక్కు నమోదు కొరకు అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. ఈసందర్భంగా ప్రజలు ఉద్దేశించి తాసిల్దారు రాజేంద్ర మాట్లాడుతూ,18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టామన్నారు.పాఠశాల స్థాయిలో ప్రతివిద్యార్థికి అవగాహన కార్యక్రమం చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివప్రసాద్, ఎంఈఓ కోమలాదేవి, జిల్లాప్రజాపరిషత్‌బాలురఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు దొరస్వామి తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్.సి.సి.సబ్ యూనిట్

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నేషనల్ క్యాడెట్ కార్ప్స్(ఎన్.సి.సి.)సబ్ యూనిట్ మంజూరు అయినది మంజూరైనదని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదనవర్మ ఓ ప్రకటనలో బుధవారం తెలియజేశారు. .ఈవిద్యసంవత్సరం నుంచి కళాశాలనందు ఎన్.సి.సి.సబ్ యూనిట్ మొదలు పెట్టడానికి అనుమతి లభించడం నాయుడుపేట పట్టణ, మరియు పరిసర ప్రాంత విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ డిగ్రీకళాశాలలో డిగ్రీ కోర్స్ నందు చేరుటకు మూడవ విడత అడ్మిషన్ లకు గడువు ఉన్నందువలన, మొదటిసంవత్సరంలో చేరి ఎన్.సి .సి.నందు శిక్షణ , అర్హత సాధించే విద్యార్థులకు , పోలీస్ మరియు త్రివిధ దళాలలో చేరుటకు చాలాఉపయోగంగా ఉంటుందని తెలిపారు .ఈ అవకాశాన్ని ఇంటర్ పాస్ ఐయిన వారు వినియోగించుకోవలసిందిగా ప్రిన్సిపాల్ కోరారు.

సమస్యలు పరిష్కరించండి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పని చేసే పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించా లని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కేతారి రాధాకృష్ణ డిమాండు చేశారు. శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో బుధవారంపారిశుధ్యకార్మికులతో సమావే శంనిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెలించాలన్నారు. జీవో నంబరు: 549 ప్రకారం నెలకు రూ.16వేలు వేతనం ఇవ్వాలని డిమాండు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమానప నికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కార్మికులకు వసతి గదిని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్యలు పరిష్కరి ంచక పోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ నేతలు జనమాల గురవయ్య,రొడ్డాగోపి,రవి,పారిశుధ్యకార్మికులుపాల్గొన్నారు.

మండల కేంద్రంలో సిమెంట్ రోడ్డుపనులు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అభివృద్ధిలో భాగంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారి నుండి పాఠశాల వెళ్లే రోడ్డు పనులు బుధవారం ఇన్ చార్జి ఎంపీడీవో త్రివిక్రమరావు సమక్షంలో సిమెంటు రోడ్డు ప్రారంభిం చారు. గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం లో సుమారు 20 లక్షల రూపాయలు వ్యయంతో తిరుపతి జిల్లాలో మొట్టమొదటిగా పనులు ప్రారంభించారు. దీంతో ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే అధికారులకి పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు రాకపో కలు కొనసాగించే వాహన చోదకులకు ప్రయాణించడానికి అణువుగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులు పంచాయితీ రాజు నాగరాజు పర్యవేక్షణలో పనులు చేస్తున్నారు, సదరు కాంట్రాక్టు దారుడు ఏఎంసి డైరెక్టర్ అజయ్ కుమార్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ హరినాథ్ రెడ్డి, వెంకటరమణ నాయుడులు పనులు వేగవంతంగా చేపడుతున్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి,శ్రీకాళహస్తి వారి కోర్టులో

O.S.NO.390/2022

Between: సి.ఎస్.భానుభేగం - వాది

VS

పి.మూర్తి - ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

To పి.మూర్తి,S/o పి. ప్రకాష్, డొ.నెం.1/1145-6, కైలాసగిరి కాలని, శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా, పై కనిన దావాలో వాది అయిన సి.ఎస్.భానుభేగం, తనకు రావలసిన దావా పైకమును రాబట్టుకొనుటకు ప్రతివాదిపై, పై దావాను పై తెలిపిన కోర్టులో వేసి ఉన్నారు. సదరు దావా ప్రతివాది హాజరు నిమిత్తం 23-11-2022వ తేదిన వాయిదా వేసి ఉన్నారు. కావున పై కనిన ప్రతివాది 23-11-2022వ తేదిన ఉదయం 10:30గంll లకు పై కనీస కోర్టు యందు స్వయంగా గాని, వకీలు ద్వారా కాని హాజరై, ఆక్షేపణలు తెలుపుకునేది. అట్లు హాజరు కాని ఎడల దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

యం.తులసీరామ్

నాయవాది